# రాష్ట్రంలో గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం

- కాంగ్రెస్‌వి దిగజారుడు అరోపణలు
- జిల్లా గ్రంథాలయం చైర్మన్ నవీన్‌రావు


స్థానికులకు బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరిస్తున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ నవీన్‌రావు

మరిపెడ, అక్టోబర్ 20 : గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సీఎం కేసీఆర్ పాలనలో అమలు అవుతుందని జిల్లా గ్రంథాలయం చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలో బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఎన్నికల సమయంలో పర్యాటకులుగా వచ్చిపోయే బీజేపీ, కాంగ్రెస్ నేతలు తెలంగాణ ప్రగతిని చూసి మాట్లాడాలన్నారు. సమైక్య పాలనలో తెలంగాణ వనరులు దోపిడికి గురవుతున్నా కనీసం కాంగ్రెస్ పట్టించుకోలేదన్నారు. అలాగే రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన హక్కులపై ఏనాడు కాంగ్రెస్ స్పందించలేదని దుయ్యబట్టారు. అధికారం దాహంతో కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. ఓటుకు నోటు దొంగ రేవంత్‌రెడ్డిని వెంట పెట్టుకుని ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. దశాబ్దాల తరబడి అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీలు అమలు చేయలేని సంక్షేమం, అభివృద్ధిని సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్లల్లోనే చేసి చూపించారన్నారు. అంబేద్కర్ కలలు గన్న అణగారిన వర్గాల అభ్యున్నతి జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి గిరిజన తండాల వరకు తారురోడ్డు, మౌలిక వసతుల కల్పించిన ఘనత ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు దక్కుతుందన్నారు. రాష్ట్రంలో డోర్నకల్ నియోజకవర్గం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి రెడ్యానాయక్‌ను భారీ మెజారీతో గెలుపు కోసం పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో పురపాలక చైర్ పర్సన్ సింధూరాకుమారి, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పల నాగేశ్వరరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యాద్ లతీఫ్, కౌన్సిలర్లు ఎడెల్లి పరశురాములు, హథీరాం, మాచర్ల స్రవంతి, రేఖ లలిత, కిషన్, మక్సుద్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ఎదుట బైండోవర్

దంతాలపల్లి, అక్టోబర్ 20 : మండలంలోని వివిధ గ్రామాల్లో బెల్టు షాపులు, గుడుంబా విక్రయిస్తు పట్టుబడిన నిందితులను శుక్రవారం పోలీసులు తహసీల్దార్ శ్రీనివాస్‌రావు ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రమేశ్‌బాబు మాట్లాడుతూ వివిధ కేసులు నమోదైన 23 మందిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు.

## 29న 'అలయ్ బలయ్'

డోర్నకల్, అక్టోబర్ 20 : ఈ నెల 29న డోర్నకల్ పట్టణంలో తెలంగాణ ఉద్యమకారుల అలయ్ బలయ్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఉద్యమకారుడు మేకల రామారావు తెలిపారు. శుక్రవారం పట్టణంలో ఉద్యమకారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గం నుంచి జిల్లా స్థాయి వరకు ఉద్యమకారులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యమకారులు అజ్మీరా పర్సన్ నాయక్, చంద్రగిరి కృష్ణమూర్తి, ఎం వెంకన్న, మామిడి నాగరాజు, అజ్గర్, మహేశ్, మాతంగి అనిల్ కుమార్, గాజుల సురేశ్ బాబు, గుంటి కొమురెల్లి, గౌస్ పాషా, ఫరీద్, కృష్ణ, మనోహర్, రాజేందర్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మేకల రామారావు


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న

## అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి

**మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న**

డోర్నకల్, అక్టోబర్ 20 : మున్సిపాలిటీలో ఎమ్మెల్యే రెడ్యా నాయక్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇంటింటికీ వెళ్లి వివరించాలని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న సూచించారు. శుక్రవారం డోర్నకల్‌లోని 10వ వార్డు కౌన్సిలర్ కాలా సురేందర్ కుమార్ జైన్ నివాసంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ పట్టణంలో ఇంటింటికీ తిరిగి అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే రెడ్యానాయక్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ మూడోసారి విజయం సాధించడం ఖాయమన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, కౌన్సిలర్లు పోటు జనార్దన్, కాలా సురేందర్ కుమార్ జైన్, బోరగళ్ల శరత్‌బాబు, బాసిక అశోక్, బీఆర్‌ఎస్ నాయకులు కొత్త వీరన్న, కాలా యశోధర్ జైన్, గౌస్ పాషా, సూర మధు, బిక్కసాని రామకృష్ణ, బోడ హరిలాల్, రమేశ్ పాల్గొన్నారు.

# సరస్వతీదేవి అవతారంలో దుర్గాదేవి

మరిపెడ/నర్సింహులపేట/పెద్దవంగర/డోర్నకల్, అక్టోబర్ 20 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు మున్సిపల్ కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. శుక్రవారం దుర్గమాత సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. గుండెపూడి, పురుషోత్తమయాగూడెం, తానంచర్ల, మరిపెడ తదితర గ్రామాల్లో నెలకొల్పిన అమ్మవారి ఉత్సవాల్లో భక్తులు లలిత సహస్రనామ పారాయణం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దవంగర మండలంలోని గంట్లకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద నిర్వాహకులు భక్తులు హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, సాయికుమార్, వెంకటేశ్, ప్రశాంత్, సతీష్, సంతోష్, మల్లేశం, అంజయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు. నర్సింహులపేట మండలంలోని అన్ని గ్రామాల్లో అమ్మవారు సరస్వతీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీశైలం, వెంకట్‌రెడ్డి, సాయిరెడ్డి, శ్రీకాంత్, నవీన్, సతీశ్, యాకన్న, వెంకన్న పాల్గొన్నారు. డోర్నకల్ పట్టణం, గ్రామాల్లో దుర్గాదేవి మండపాల వద్ద దేవీ నవరాత్రిఉత్సవాలు కొనసాగుతున్నాయి. అమ్మవారు సరస్వ తీదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.

పెద్దవంగర మండలం గంట్ల కుంటలో పూజలు చేస్తున్న భక్తులు





నర్సింహులపేట : పడమటిగూడెంలో దుర్గామాత విగ్రహం వద్ద పూజలు చేస్తున్న భక్తులు


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

కొత్తగూడ, అక్టోబర్ 20: మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర్ వేణుగోపాల్ శుక్రవారం సందర్శించారు. మండలంలోని కొత్తగుంపు, వేలుబెల్లి గ్రామాల్లోని పాఠశాలల్లో ఏర్పాటు చేసే పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అసెంబ్లీ ఎన్నికల కోసం ఏర్పాట్లు పరిశీలించినట్లు తహసీల్దార్ రమాదేవి తెలిపారు.

## కొత్తగూడలో చోరీ

**క్యాష్ కవర్ కట్ చేసి రూ. 30 వేలు అపహరణ**


సీసీ ఫుటేజ్‌ని పరిశీలిస్తున్న పోలీసులు

కొత్తగూడ, అక్టోబర్ 20: మండల కేంద్రంలోని మహిళ నుంచి రూ. 30 వేల నగదు కాజేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన జాడి కవిత కొత్తగూడ ఇండియన్ బ్యాంక్‌లో డబ్బులు డ్రా చేసి కవర్‌లో వేసుకుంది. ఆమె వెనకాలే ఉన్న ముగ్గురు మహిళలు ఆ కవర్‌ను కట్ చేసి నగదును అపహరించారు. వెంటనే కవిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఎస్సై నగేశ్ సీసీ ఫుటేజీలో నిందితులను గుర్తించి వారి కోసం అన్వేషిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం వారాంతపు సంత కావడంతో దొంగలు నెల కిందట బట్టల షాపులో దొంగతనాలు చేస్తూ పట్టుబడిన విషయం తెలిసిందే. ఇదే తరహాలో మళ్లీ బ్యాంక్‌లో చోరీ జరుగడంతో మండల ప్రజల ఆందోళన చెందుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సూచించారు.


దంతాలపల్లి పీహెచ్‌సీలో బతుకమ్మ ఆడుతున్న సిబ్బంది

## పీహెచ్‌సీలో బతుకమ్మ సంబురాలు

దంతాలపల్లి, అక్టోబర్ 20 : మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో శుక్రవారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, సిబ్బంది రంగురంగుల బతుకమ్మ పేర్చి అడిపాడారు. సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం ఆడి సందడి చేశారు. మహిళలు ఎంతో ఇష్టమైన బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు.

## పత్తి దగ్ధం

కేసముద్రం, అక్టోబర్ 20 : మండలంలోని అమినాపురం గ్రామానికి చెందిన ఆరుద్రపు కుమార్‌కు చెందిన పత్తి శుక్రవారం దగ్ధమైంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఇంటి పై భాగంలో క్వింటాల్ పత్తి ఆరబోసి బావి వద్దకు వెళ్లారు. సాయంత్రం పత్తిని తీసుకరావడానికి వెళ్లగా పత్తి దగ్ధమై ఉంది. ఈ ఘటనలో సుమారు రూ. 6 వేల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు. పత్తి ఎలా దగ్ధమైందో వివరాలు తెలియాల్సి ఉంది.

## ఫోన్ అప్పగింత

బచ్చన్నపేట, అక్టోబర్ 20 : మండలంలోని ఆ లింపూర్ గ్రా మానికి చెందిన ఎంపీటీసీ ఎండీ మసూ ద్ ఇటీవల చేర్యాలకు బైక్‌పై వెళ్తున్న క్రమం లో మొబైల్ ఫోన్ ఎక్కడో పడిపోయింది. ఈ మేరకు మసూద్ బచ్చన్నపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై కంకల సతీశ్ కొత్త టెక్నాలజీ వినియోగించి ఫోన్ ఎక్కడుందో కనిపెట్టి శుక్రవారం ఎంపీటీసీ మసూద్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సైకి కృతజ్ఞతలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజు, ఆలింపూర్ గ్రామస్తుడు జ్యోతి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.